


# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్: 0891-2844000

February 2020

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 8 | పేజీలు : 4


# జ్ఞానానికి నైపుణ్యాలను జోడించాలి

**ఆక్వా రంగంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలి**

**విదేశీ మారకాన్ని అర్జించే రంగంగా ఆక్వా పరిశ్రమ నిలుస్తోంది**

**వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**





**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** విద్యార్థులు జ్ఞానానికి నైపుణ్యాలను జోడించడం ఎంతో అవసరమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఏయూ-అవంతి ఆక్వాకల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ఏయూ మెరైన్ లివింగ్ రిసోర్సెస్ విభాగం సంయుక్తంగా నిర్వహించిన 'ఆక్వాకల్చర్ రంగంలో సవాళ్లు-అవకాశాలు' సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఆక్వారంగంలో విస్తరిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. విదేశీ మారకాన్ని దేశానికి ఆర్జించే రంగంలో ఆక్వా పరిశ్రమ నిలుస్తోందన్నారు. అవంతి ఫౌండేషన్ సహకారంతో విశాఖలోని వెయ్యి మంది మత్స్యకార యువతకు నైపుణ్య శిక్షణ కల్పిస్తూ, ఉపాధిని అందించడం జరుగుతుందన్నారు. తద్వారా వీరిని విలువైన మానవ వనరులుగా మార్పు చేయడం జరుగుతుందన్నారు. ఆక్వాకల్చర్ రంగంలో వినియోగించే నీటిని శుద్ధిచేసి విడుదల చేయడం ఎంతో ప్రధానమన్నారు. తద్వారా పర్యావరణాన్ని సంరక్షించడం సాధ్యపడుతుందన్నారు. ఈ దిశగా ఆక్వా పరిశ్రమలు ఆలోచన చేయాలన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఆలోచన ప్రతీ వ్యక్తిలో ఉండాలన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి చెప్పిన విధంగా నేర్చుకోవడం, సంపాదించడం, తిరిగి సమాజానికి కొంత ఇవ్వడం అనే సూత్రాలను అనుసరించాలన్నారు.

నేటి తరం విద్యార్థులకు తరగతిగది బోధనలో నైపుణ్యాలు పూర్తిస్థాయిలో లభించడం లేదన్నారు. డిగ్రీ పొందడంతో పాటు తగిన నైపుణ్యాలను కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. నైపుణ్యాలు మనం ఎంచుకున్న రంగంలో రాణించడానికి ఉపకరిస్తాయన్నారు.

వర్సిటీలోని ప్రతీ విభాగం నుంచి ఒక విద్యార్థి ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా మారాలని సూచించారు. దీనికి అవసరమైన ఇక్యుబేషన్ కేంద్రం, మార్గదర్శకం, ఆర్థిక తోడ్పాటును వర్సిటీ పరంగా అందించడం జరుగుతుందన్నారు. ఉపాధికోసం వెతికే కాలం నుంచి ఉపాధిని కల్పించే స్థాయికి విద్యార్థులు ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. వర్సిటీలో ప్రతీ సోమవారం ఇంగ్లీషుడేగా పరిగణించడం జరుగుతుందన్నారు. ప్రతీ విద్యార్థి తప్పనిసరిగా ఆంగ్లంలో సంభాశించే దిశగా తీర్చిదిద్దడం ప్రధాన లక్ష్యమన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో గెస్ట్ ఫ్యాకల్టీగా పరిశ్రమల నిపుణులను నియమించడం జరుగుతుందన్నారు. తద్వారా వీరు విద్యార్థులకు పరిశ్రమలో అవసరమైన నైపుణ్యాలను అందించడం జరుగుతుందన్నారు.

అవంతి ఫౌండేషన్ ట్రస్టీ సి.రామచంద్రరావు మాట్లాడుతూ యువతకు, ఉపాధికి మధ్యనున్న అగాధాన్ని నైపుణ్యాభివృద్ధితో భర్తీ చేయాలన్నారు. యువ భారతావనిని నైపుణ్యాలను సంవృద్ది చేయాల్సిన అవసరం ఉందన్నారు. తీర ప్రాంతం ఆక్వా రంగానికి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. త్వరలో ఏయూలో ప్రయోగశాల, తరగతి నిర్మాణం చేపడతామన్నారు. తమ ట్రస్ట్ నుంచి సామాజిక బాధ్యతగా పేదరిక నిర్మూలన, ప్రజారోగ్యం, విద్య, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ ప్రగతి, పోషకాహార కల్పన దిశగా పనిచేస్తున్నామన్నారు. అవంతి ఫీడ్స్ జనరల్ మేనేజర్(మార్కెటింగ్) డాక్టర్ పరేష్ కుమార్ షెట్టి మాట్లాడుతూ వర్సిటీకి చెందిన పూర్వవిద్యార్థులు అవంతి సంస్థలకు వెలకట్టలేని సంపదగా నిలుస్తున్నారన్నారు. భవిష్యత్తులో సైతం ఈ బంధాన్ని మరిత బలోపేతం చేసే దిశగా పనిచేస్తామన్నారు. థాయిలాండ్‌లోని బ్యాంక్‌కు చెందిన కీసిట్‌సార్ట్ యూనివర్సిటీ ఆక్వాకల్చర్ విభాగం ఆచార్యులు డాక్టర్ ప్రపాన్‌సక్ మాట్లాడుతూ ఆక్వారంగంలో థాయిలాండ్ గతంలో అగ్రగామిగా ఉండేదని, ఈ రంగం భారీగా పతనమయ్యిందన్నారు. పరస్పరం జ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ముందకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అకడమిక్ లీడర్లుగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

సైన్స్‌కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు మాట్లాడుతూ ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఆక్వా రంగం నిలుస్తోందన్నారు. ప్రధాన ఆదాయ వనరుగా ఆక్వా పరిశ్రమ ఉందన్నారు. ఆక్వా ఎగుమతులు ప్రతీ సంవత్సరం పెరుగుతూ వస్తున్నాయన్నారు. ఆక్వా ఉత్పత్తులు ఆరోగ్య దాయకమని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డాక్టర్ పి.జానకీరామ్, జువాలజీ విభాగాదిపతి మంజులత, డీన్ భుజంగ రావు, ఐసిఏఆర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ అక్షయ్ పాణిగ్రాహి, ఎస్ఐఎఫ్‌టి విశ్రాంత ఉప సంచాలకులు పి.రామ్ మోహన్ రావు, అవంతీఫీడ్స్ టెక్నికల్ విభాగం జిఎం ఎస్.మహంతి తదితరులు ప్రసంగించారు. సాయంత్రం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ హాజరయ్యారు.








## శారదాపీఠాన్ని సందర్శించిన వీసీ

**జ్ఞాపికను బహూకరించిన స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి**

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సోమవారం ఉదయం చినముషిడివాడలోని శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. పీఠంలోని దేవతామూర్తులను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామీజీ స్వరూపానందేంద్ర సరస్వతిని మర్యాదపూర్వకంగా కలసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డికి స్వామీజీ జ్ఞాపికను బహూకరించారు. పీఠం వార్షికోత్సవాలకు హాజరు కావడం పట్ల స్వామీజీ ఆనందం వ్యక్తం చేశారు.



## ఏయూతో కలసి పనిచేస్తాం

**ఆచార్యులు పూజ్యనీయులు**

**స్టీల్ ప్లాంట్ సిఎండి పి.కె రథ్**



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వ విద్యాలయంతో కలసి పనిచేస్తామని స్టీల్ ప్లాంట్ సిఎండి పి.కె రథ్ అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించి వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన వృత్తి తనకెంతో ఇష్టమని, ఆచార్యులు ఎల్లవేళలా పూజ్యనీయులన్నారు. వర్సిటీ విద్యార్థులకు విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో శిక్షణకు తీసుకోవడం జరుగుతుందన్నారు. విశ్వవిద్యాలయా లలో అందించే జ్ఞానాన్ని పరిశ్రమల్లో ప్రత్యక్ష జ్ఞానాన్ని జోడిస్తే విద్యార్థికి సమగ్ర అవగాహన ఏర్పడుతుందన్నారు. స్టీల్‌ప్లాంట్ సామాజిక బాధ్యతలో భాగంగా అవసరమైన సహకారాన్ని ఏయూకు అందిస్తా మన్నారు. పరిశ్రమల నిపుణు లతో ఏయూ విద్యార్థు లకు శిక్షణ, అవగాహన తరగుతులు నిర్వహించాలని, దీనికి అవసరమైన నిపుణులను తాము పంపడం జరుగుతుందని హామీ ఇచ్చారు. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ వర్సిటీలో పరిశోధకునిగా చేరాలని సిఎండి పి.కె రథ్‌ను ఆహ్వానించారు. స్టీల్‌ప్లాంట్‌లో పనిచేస్తున్న డాక్టరేట్ కలిగిన వారికి అడ్జెంట్ ప్రొఫెసర్‌గా గుర్తిస్తామన్నారు. వీరు పరిశోధన మార్దదర్శకం చేసే విధంగా వర్సిటీ గుర్తించి, అనుమతి ఇస్తుందన్నారు. ఈ సంవత్సరం 20 మందికి అవకాశం కల్పిస్తామన్నారు. ప్రతీ సంవత్సరం స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఇద్దరు ఉన్నతాధికారులకు ఎగ్జిక్యూటివ్ విభాగంలో పిహెచ్‌డిలలో చేరే అవకాశం కల్పించడం జరుగు తుందన్నారు. గతంలో చేసుకున్న ఎంఓయూ లో భాగంగా రానున్న కాలంలో చేపట్టే కార్యక్రమాలు, అభివృద్దిని చర్చించారు. వర్సిటీ తరపున పి.కె రథ్‌ను సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, జి.సత్యనారాయణ, టి.వినోద రావు, రమణ మూర్తి, ప్రమీల దేవి, సుమిత్ర, శివ ప్రసాద్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.



## మెకానికల్ విభాగాధిపతిగా వెంకట సుబ్బయ్య

### అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా ఆచార్య కె.వెంకట సుబ్బయ్య నియమితులయ్యారు. శనివారం మధ్యాహ్నం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో వెంకట సుబ్బయ్యకు ఉత్తర్వులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విభాగాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ది చేయాలని సూచించారు. విద్యార్థి కేంద్రంగా పనిచేయాలన్నారు. విద్యార్థులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, సమస్యల రహితంగా, విద్యార్థి హితంగా విభాగాన్ని నిలపాలన్నారు.

## ఇఇఇ విభాగాధిపతిగా ఆచార్య ప్రేమ్ కుమార్

### అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా ఆచార్య ఎన్.ప్రేమ్ కుమార్ నియమితులయ్యారు. మంగళవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి నియామక ఉత్తర్వులను స్వీకరించారు. ఆచార్య ప్రేమ్ కుమార్ మూడు సంవత్సరాల కాలం ఈ పదవిలో కొనసాగుతారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో విభాగ అభివృద్దికి, పూర్తిస్థాయిలో ఉపాధి కల్పన దిశగా పనిచేయాలని వీసీ సూచించారు.

## పదవీ విరమణ సత్కారం

### అభినందించిన రిజిస్ట్రార్ క్రిష్ణమోహన్



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిపాలనా విభాగం అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన ఎన్.వి.వి.ఎస్.ఎస్ మార్కండేయులును ఏయూ ఉద్యోగ సంఘం ఘనంగా సత్కరించింది. ఏయూలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఏయూఇయూ అద్యక్షుడు డాక్టర్ జి.రవికుమార్‌లు పుష్పగుచ్చం అందజేసి మార్కండేయులను సత్కరించారు. పదవీవిరమణ అనంతర జీవనం ఆనందకరంగా సాగాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు తరగతుల నిర్వహిస్తాం

- పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ తరగతులు
- వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి






**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వ విద్యాలయం విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు తరగతులను నిర్వహిస్తామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ అర్ధశాస్త్ర విభాగంలో పూర్వ విద్యార్థుల సహకారంతో ఆధునీకరించిన సమావేశ మందిరాన్ని, రాజీవ్‌గాంధీ సాంకేతిక విశ్వ విద్యాలయం చాన్సలర్ ఆచార్య కె.సి రెడ్డితో కలసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పోటీపరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు నిపుణులతో శిక్షణ తరగతులను నిర్వహిస్తామన్నారు.

విభాగ పరిశుభ్రత బాధ్యతను విద్యార్థులే స్వీకరించాలని సూచించారు. తల్లిదండ్రుల త్యాగాలను మరువరాదన్నారు. ప్రతీ విద్యార్థి ఉన్నతికి తల్లిదండ్రులు, విశ్వవిద్యాలయం అందించిన సేవలను నిరంతరం మననం చేసుకోవాల్సి ఉందన్నారు. క్రమశిక్షణలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. విభాగంలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అదనపు వసతుల కల్పన జరుగుతోందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగడం ఎంతో ప్రధానమన్నారు. ఆర్‌జికెయుటి చాన్సలర్ ఆచార్య కె.సి రెడ్డి మాట్లాడుతూ వసరులను సద్వినియోగం చేసుకుంటూ, అవకాశాలను అంది పుచ్చుకోవడం ఎంతో ప్రధానమన్నారు. సమావేశ మందిరం ఆధునీకరణకు సహకారం అందించిన పూర్వవిద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో



సమావేశ మందిరానికి అవసరమైన ఇతర మౌళిక వసతులు, ఫర్నేచర్‌ను సమకూర్చడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారాయన్, విభాగాధిపతి ఆచార్య ఎం.ప్రసాద రావు, ఆచార్య టి.కోటేశ్వర రావు, జన చైతన్య వేదిక రాష్ట్ర అద్యక్షులు పి.లక్ష్మణ రెడ్డి, విభాగ ఆచార్యులు, విశ్రాంత ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యం

### వీసీ ప్రసాద రెడ్డి





**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** విద్యార్థుల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యం కల్పిస్తూ ఆంధ్రవిశ్వవిద్యాలయం పనిచేస్తోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఏయూ నాగార్జున వసతిగృహంలో నూతంగా అభివృద్ధి చేసిన విద్యార్థుల వసతి సదుపాయాలను ఆయన ప్రారంభించారు. వర్సిటీలో పెరుగుతున్న విద్యార్థులకు అనుగుణంగా అదనపు సదుపాయాల కల్పన జరుగుతోందన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన వసతి భవనం, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. చీఫ్ వార్డెన్ డాక్టర్ పి.ప్రేమానందంతో మాట్లాడారు. హాస్టల్‌లో విద్యార్థులకు అవసరమైన వసతుల కల్పనపై చర్చించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారాయణ, డాక్టర్ హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## 7న డయల్ యువర్ యూనివర్సిటీ

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమివ్వనున్న అధికారులు ఆంధ్రవిశ్వ విద్యాలయంలో ప్రతీ నెల మెదటి శుక్రవారం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించను న్నారు. ఈ నెల 7వ తేదీ ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు వర్సిటీ అధికారులు విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమిస్తారు. విద్యార్థులు 0891 2844455 నంబరుకు ఫోన్ చేసి తన సందేహాలకు అధికారుల దృష్టికి తీసుకువెళ్లవచ్చును. ప్రతీ నెల మొదటి శుక్రవారం డయల్ యువర్ యూనివర్సిటీని నిర్వహించడం జరుగుతుదని పరిపాలనా విభాగం డిఆర్ ఎం.వి.ఎస్.ఎస్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# దాసరి శ్యామ్ చంద్ర శేషుకు డాక్టరేట్

### ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ప్రాసద రెడ్డి



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వ విద్యాలయం న్యాయ కళాశాల పరిశోధక విద్యార్థి దాసరి శ్యామ్ చంద్రశేషుకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు ఆచార్య డి.సూర్య ప్రకాశ రావు పర్యవేక్షణలో 'పర్యావరణ హక్కు -సిద్ధాంత దృక్పధం' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో డాక్టరేట్ ఉత్తర్వులు అందజేసి అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాచీనకాలం నుంచి ఆధునిక కాలం వరకు తీసుకున్న జాగ్రత్తలు, పంచ తత్వాల నుంచి నేటి పర్యావరణ కాలుష్య కోరలను ఎలా అధిగమించాలో తన పరిశోధనలో వివరించారు. 1972 సమావేశంలో ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు తీసుకున్న నిర్ణయాలు నుంచి పారిస్ అగ్రిమెంట్ 2039 వరకు పర్యావరణ కారణాలతో పాటు నివారణకు పలు అంశాలను తన గ్రంధంలో పొందు పరిచారు. ఈ సందర్భంగా దాసరి శ్యామ్ చంద్ర శేషును కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుమిత్ర, సహాయ ప్రిన్సిపాల్ ఆచార్య కె.మధుసూధన రావు, ఆచార్య విజయలక్ష్మి, డాక్టర్ సీతా మాణిక్యం, పరిశోధక విద్యార్తులు, న్యాయ కళాశాల విద్యార్థులు అభినందించారు.

# ఆర్థిక వృద్ధితో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి





### విద్య, పరిశోధన రంగాల్లో పెట్టుబడులు పెరగాలి

### ఆర్‌జికెయుటి చాన్సలర్ ఆచార్య కె.సి రెడ్డి



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆర్థికవృద్ధి మెరుగ్గా ఉంటే ఉపాధి అవకాశాలు విస్తృతం అవుతాయని ఆర్‌జికెయుటి చాన్సలర్ ఆచార్య కె.సి రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ అర్థశాస్త్ర విభాగంలో నిర్వహించిన కేంద్రబడ్జెట్‌పై చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, పరిశోధన రంగాల్లో పెట్టుబడులను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్య రంగానికి కేటాయింపులు అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. చైనా పరిశోధన రంగంలో 300 మిలియన్ డాలర్ల పెట్టుబడులను పెట్టడం ద్వారా నూతన సాంకేతికతలను అభివృద్ధి చేసి పోటీని పెంచుతోందన్నారు. మధ్యతరగతి ప్రజలకు చేరే విధంగా 40 వేల కోట్లు కేటాయింపులు మంచి పరిణామమన్నారు. అభివృద్ధి క్రమంలో రియలెస్టేట్ రంగం పెరిగిందన్నారు. నిరుద్యోగం, ఎగుమతుల్లో క్షీణత, ఆర్థిక వృద్ధి మందగమనం ఆర్థిక వ్యవస్థలకు పెను సవాళ్లుగా పరిణమిస్తున్నాయన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఆర్థిక సంస్కరణలు ఆశించిన స్థాయిలో వ్యవసాయ రంగానికి లబ్ధి చేకూర్చలేకపోయాయన్నారు. సంక్షేమ సమాజాన్ని నిర్మించే దిశగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అందరికీ అభివృద్ధి ఫలాలు చేరాలనే లక్ష్యమం ఆహ్వానింపదగినదన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ జిడిపి క్షీణత కొంత ఇబ్బందికరమైన అంశమని, దీని ప్రభావం అన్ని రంగాలపై దర్శనమిస్తోందన్నారు. వస్తుసేవలకు దేశంలో అంతర్గతంగా భారీ డిమాండ్ ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ హిత విధానాలను అవలంభించడం స్వాగతించాల్సిన అంశమన్నారు. అభివృద్ధే తాకరమంత్రంగా బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య ఎం.ప్రసాద రావు, పూర్వ ఆచార్యులు కె.శ్రీరామ మూర్తి, ఆచార్య సి.సాంబమూర్తిలు బడ్జెట్‌పై ప్రసంగించారు. కార్యక్రమంలో పూర్వరిజిస్ట్రార్ ఆచార్య టి.భైరాగిరెడ్డి, విభాగ ఆచార్యులు, విశ్రాంత ఆచార్యులు, పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సమగ్ర వికాసానికి పాటుపడాలి

### విఎంఆర్‌డిఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్







**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** విద్యార్థుల సామాజిక, మానసిక అభ్యసనం వ్యక్తి సమగ్రవికాసానికి ఉపకరిస్తుందని విఎంఆర్‌డిఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు అన్నారు. ఏయూ జాతీయ సేవా పథకం సమావేశ మందిరంలో నిర్వహించిన ఒకరోజు అవగాహ కార్యక్రమం 'సోషల్ అండ్ ఎమోషనల్ లెర్నింగ్'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్వేగ అభ్యసనం ఇతరులతో సులభంగా మెలగడానికి, సామాజిక నైపుణ్యాలను వృద్ధి చేసుకోవడానికి ఉపకరిస్తాయన్నారు. ఈ సందర్భంగా సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.హరనాథ్ మాట్లాడుతూ బాధ్యతాయుత పౌరులుగా యువత ఎదగడానికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి డాక్టర్ చల్లా క్రిష్ణవీర్ అభిషేక్ మాట్లాడుతూ ఎమోషనల్ ఎడ్యుకేషన్ విధానాన్ని విద్యార్థులకు పరిచయం చేయడం జరుగుతోందన్నారు. అనంతరం 75 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లెర్నింగ్ కర్వ్ లైఫ్ స్కిల్స్ ఫౌండేషన్ ఫౌండర్ గాయిత్రి నటరాజన్, బి.వి.కె చైతన్య, డాక్టర్ కె.శాంతి, కె.సంతోష్ కుమార్, డాక్టర్ కె.ఆదిశేషు, డి.కౌసల్య తదితరులు ప్రసంగించారు.

# పరిశోధనల్లో నైతికత, విలువలు భాగం కావాలి

### ఇంచార్జి రిజిస్ట్రార్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** పరిశోధనల్లో నైతికత, విలువలు భాగం కావాలని ఏయూ అకడమిక్ డీన్, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య కె.వెంకట రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ పొలిటికల్‌సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ సమావేశ మందిరంలో ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రీసెర్చ్ తో నిర్వహిస్తున్న 'రీసెర్చ్ మెథడాలజీ ఫర్ ఎస్సీ,ఎస్టీ పీహెచ్‌డి స్టూడెంట్స్ ఇన్ సోషల్ సైన్సెస్'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశోధనల్లో నవ్యత, నాణ్యత కలిగి ఉండటం ఎంతో ప్రధానమన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ రీసెర్చ్ సదరన్ రీజినల్ సెంటర్ గౌరవ సంచాలకులు ఆచార్య వి.ఉషా కిరణ్ మాట్లాడుతూ పరిశోధనల్లో సామాజిక ప్రాధాన్యత కలిగిన అంశాలను ఎంపిక చేసు కోవాలని సూచించారు. పరిశోధకుడు తనకు ఆసక్తి కలిగిన రంగంలో పరిశోధన సమస్యను ఎంపిక చేసుకోవాలన్నారు. పరిశోధకులకు ఐసిఎస్‌ఆర్ నుంచి ప్రోత్సాహకాలను అందించడం జరుగు తోందన్నారు. పరిశోధకులకు, ఆచార్యులకు అవసరమైన శిక్షణ తరగతుల నిర్వహణకు సహకారం అందిస్తామన్నారు. ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారా యణ మాట్లాడుతూ ప్లేగరిజం నివారణకు అవసరమైన చర్యలను చేపడుతున్నా మన్నారు. శిక్షణ కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ పి.ప్రేమానందం మాట్లాడుతూ పరిశోధకులకు ఉపయుక్తంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. వారం రోజుల శిక్షణ తరగతులను పరిశోధకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# భాష, సాహిత్యం సమాజనాడి

### రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** భాష, సాహిత్యాలు సమాజానికి నాడివంటివని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. బుధవారం ఉదయం ఏయూ ఎంహెచ్‌ఆర్‌డి కేంద్రంలో భాష, సాహిత్యంపై నిర్వహిస్తున్న ఇంటర్ డిసిప్లేనరీ రిఫ్రెషర్ కోర్సు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి మనుగడలు భాష, సాహిత్యాలపై ఆదారపడతాయన్నారు. జంతువులకు, మనకి ఉండే వ్యత్యాసాన్ని భాష తెలియజేస్తుందన్నారు. భాష ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధికి కారణంగా నిలుస్తోందన్నారు. భావ వ్యక్తీకరణ ప్రాధాన్యం సంతరించుకుంటోందన్నారు. భాషా పండితులలు నూతన నైపుణ్యాలను అందిపుచ్చుకుని విద్యార్థులలో వీటిని పెంచే ప్రయత్నం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కేంద్రం సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం, ఉపసంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్, కార్యక్రమం సమన్వయకర్తలు ఆచార్య ఎన్.సత్యనారాయణ, డాక్టర్ ఎన్.ఎస్ బెన్నీ తదితరులు ప్రసంగించారు.

# వర్సిటీలో పరిశోధనలకు ప్రాధాన్యం

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పరిశోధన రంగానికి పెద్దపీట వేస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఝాన్సీలోని బుందేల్ఖండ్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జె.వి వైశంపాయన్ ఏయూను సందర్శించి, ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీలో జరుగుతున్న అభివృద్ధి, ప్రగతిని వీసీ వివరించారు. అనంతరం కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగం యూజీసీ సాప్ సిఏఎన్ 2 పథకంపై సమీక్షించారు. వర్సిటీలో ఈ పథకం అమలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఇటువంటి విశ్వవిద్యాలయాలకు మరిన్ని నిధులు, ప్రోత్సాహం అందించడం అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. తద్వారా నాణ్యమైన, నవ్యత కలిగిన పరిశోధనలు జరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారాయణ, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, పరిశోధన విభాగం డీన్ ఏ.భుజంగ రావు, ఆచార్య కె.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య వైశంపాయన్‌ను ఏయూ వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు.



# పరీక్ష కేంద్రాల పరిశీలన

### ఇంచార్జి రిజిస్ట్రార్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహిస్తున్న బిఇడి పరీక్ష కేంద్రాలను ఏయూ ఇంచార్జి రిజిస్ట్రార్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఏయూలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఆన్ ఎడ్యుకేషన్, సెయింట్ మేరీ, జీసస్ అండ్ మేరీ కళాశాలల్లో బిఇడి పరీక్షలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. రెండేళ్ల బిఇడి కోర్సు మెదటి సెమిష్టర్ పరీక్షలు ప్రస్తుతం జరుగుతున్నాయి. పరీక్షల నిర్వహణ పట్ల ఇంచార్జి రిజిస్ట్రార్ కె.వెంకట రావు సంతృప్తి వ్యక్తం చేశారు. పటిష్టంగా, ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణ చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యూజీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ టి.షారోన్ రాజు, ఐఏఎస్‌ఇ ప్రిన్సిపాల్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల విభాగం పరిశీలన

## ఇంచార్జి రిజిస్ట్రార్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రశ్వవిద్యాలయం పరీక్షల విభాగాన్ని ఇంచార్జి రిజిస్ట్రార్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు శనివారం ఉదయం పరిశీలించారు. పరీక్షల విభాగాలలో ఉద్యోగుల హాజరు, విద్యార్థులకు అందిస్తున్న సేవలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఉద్యోగులు సక్రమంగా విధులకు హాజరు కావాలని, విద్యార్థులకు సత్వర సేవలు అందించాలని సూచించారు. విధినిర్వహణలో అలక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు ప్రథమ ప్రాధాన్యత కల్పించాలన్నారు. విద్యార్థులకు వర్సిటీ పరంగా అందించే సేవలను సమర్ధవంతంగా, వేగవంతంగా అందించాలని సూచించారు. ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర రెడ్డి, జె.ఆదిలక్ష్మిలు పాల్గొన్నారు. మధ్యాహ్నం పరిపాలనా కార్యాలయంలోని సిడిసి, కంప్యూటర్ సెంటర్, కంప్యూటర్ సెంటర్, ట్రాన్స్‌పోర్ట్ సెక్షన్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. బోధనేతర సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అకారణంగా విధులకు గైర్హాజరైన వారిని గుర్తించి వారిపై చర్యలకు సిఫారసు చేశారు. ఉద్యోగులు కార్యాలయ పనివేళల్లో విధుల్లో ఉండాలని స్పష్టం చేశారు. లేని పక్షంలో క్రమశిక్షణా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రిజిస్ట్రార్ వెంట డి.ఆర్ ఎం.వి.ఎస్.ఎస్ ప్రకాష్, ఎస్ 3 సూపరిండెంట్ శ్రీనివాస రెడ్డి తదితరులు ఉన్నారు.

# వర్సిటీని సందర్శించిన అమెరికా ప్రతినిధులు

## పరస్పర సహకారంపై చర్చ

ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అమెరికా దేశ ప్రతినిధులు శనివారం సదర్శించారు. అమెరికాలోని గ్లోబల్ ఎక్విప్‌మెంట్ అధ్యక్షులు డాక్టర్ డాన్ స్టాల్‌డార్ఫ్, కింగ్స్ పార్క్ ఇంటర్నేషనల్‌కు చెందిన డాక్టర్ జెఫ్ వుబెన్‌హార్స్ట్‌లు సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. అంతర్జాతీయ విద్యాసంస్థలలో అవగాహన ఒప్పందాలు, సంయుక్తంగా పనిచేయే దిశగా చర్చలు జరిపారు. మే, జూన్ మాసాలలో అమెరికాకు విచ్చేయాలని వీసీ ప్రసాద రెడ్డిని అమెరికా ప్రతినిధులు ఆహ్వానించారు. పరిశోధనల, బోధన రంగాలలో కలసి పనిచేయాలని స్వాగతించారు. కార్యక్రమంలో లవ్ అండ్ కేర్ మినిస్ట్రీస్ అధ్యక్షులు యేసుపాదం, డాక్టర్ జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున అమెరికా ప్రతినిధులను వీసీ సత్కరించారు.

# విద్యతోపాటు నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలి

## రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటి శాఖ మంత్రి మేకపాటి గౌతం రెడ్డి









**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** విద్యతోపాటు నైపుణ్యాలను విద్యార్థులు అందిపుచ్చుకునే దిశగా విశ్వ విద్యాలయాలు కృషిచేయా లని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటి శాఖ మంత్రి మేకపాటి గౌతం రెడ్డి అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయానికి విచ్చేసారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో మంత్రి గౌతం రెడ్డిని సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. అనంతరం పాలక మండలి సమావేశ మందిరంలో వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అవసరాలకు అనుగుణంగా విద్యా రంగంలో అవసరమైన మార్పులను తీసుకురావడం జరుగుతోందన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, దీర్ఘ కాలిక లక్ష్యా లతో పనిచేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలోని యువశక్తిని నైపుణ్యాలతో సుసంపన్నం చేయడం లక్ష్యమన్నారు. భవిష్యత్తులో సైతం ఆంధ్రవిశ్వ విద్యాలయం సహకారం అవసరమన్నారు. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ అవంతి ఫీడ్స్ సంస్థతో ఇప్పటికే అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఏయూలోని ఎంఎల్ఆర్ విభాగ విద్యార్థులకు అవసరమైన తర్ఫీధును అదించడంతో పాటు, అధునాతన ల్యాబ్‌ను నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రతీ సంవత్సరం వెయ్యి మంది మత్స్యకార యువతకు రెయ్యిల ప్రోసెసింగ్‌లో శిక్షణ అందించి ఉపాధిని కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. అదే విధంగా హూన్ మేరిటైమ్ ఇనిస్టిట్యూట్‌తో చేసుకున్న అవగాహన ఒప్పందాన్ని మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి మేకపాటి గౌతం రెడ్డి ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలోని సీమెన్స్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి పరికరాలు, విద్యార్థులకు అందిస్తున్న శిక్షణను ప్రత్యక్షంగా పరిశీలించారు. శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చల్లా మధుసూధన రెడ్డి, డిసిపి రంగారెడ్డి, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య కె.వెంకట రావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# సమాజం మిమ్మల్ని చూసి గర్వించాలి

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి










**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** సమాజం గర్వించే స్థాయికి ప్రతీ విద్యార్థి ఎదగాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ స్నాతకోత్సవ మందిరంలో హ్యూమన్ రిసోర్స్ విద్యార్థుల జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక సంబరం జినియో ఫెస్ట్ 20ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థి తన విజయానికి కారణమైన వ్యవస్థను, సంస్థను మరువరాదన్నారు. విజయం సాధించడం కంటే మనం ప్రయానించిన మార్గం ఎంతో ప్రధానమన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను సాఫ్ట్‌స్కిల్స్‌ను పెంపొందించుకోవడానికి కృషిచేయాలన్నారు. త్వరలో కార్పొరేట్ సమాజంలో అడుగిడతారన్నారు. దీనికి విద్యార్థులు మానసికంగా సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రంగంలో ఉపాధిని నిలుపుకోవడానికి నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదనపు నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు. మార్పులను గమనిస్తూ తదనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. సంక్లిష్టమైన పరిస్థితుల్లో పనిచేస్తే మెరుగైన నైపుణ్యాలు అలవడతాయన్నారు. సదస్సు కన్వీనర్, విభాగాధిపతి ఆచార్య కె.జాన్ మాట్లాడుతూ హెచ్ఆర్ నిపుణులకు మంచి డిమాండ్ ఉందన్నారు. విభాగం బలమైన పూర్వవిద్యార్థులను సంపదగా కలిగిఉందన్నారు. నిరంతర అభ్యాసం, అధ్యయనం ఎంతో అవసరమన్నారు. కమ్యూనికేషన్ నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారాయణ మాట్లాడుతూ యువత ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. నైపుణ్యాలను వృద్ధి చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలన్నారు. సదస్సు సహ కన్వీనర్ ఆచార్య పి.అరుణ్ కుమార్, విద్యార్థి కన్వీనర్ పుష్పక్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy,
Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham,
Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422